


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 22 జూన్ 2025 పేజీలు 8


## యోగాతో మానసిక ఆరోగ్యం

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**







**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** యోగా సాధనతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ లో పతాంజలి యోగా సమితి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. మంత్రి జూపల్లి ప్రజలు, విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడు తూ యోగా భారతీయ ఘన వారసత్వ సంపదని, యోగా ప్రాచీన సంస్కృతిలో ఒక భాగమని, మన జీవన విధానంలో వచ్చిన మార్పుల కారణంగా పడుతున్న ఇబ్బందుల ను అధిగమించడానికి ప్రాచీన జీవన విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. యోగా, ధ్యానంతో మానసిక ఒత్తిడి, శారీరక రుగ్మతలను అధిగమించవచ్చాన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయసు నుంచే యోగా, ధ్యానం, వ్యాయామాన్ని అలవాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిత్యం ఒక గంట పాటు శారీరక వ్యాయామం చేయాలని, తద్వారా మానసిక, శారీరక సమతౌల్యం కలుగుతుందని చెప్పారు.

### స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత

## రైతు భరోసాకు రామ్.. రామ్ పలకనున్న కాంగ్రెస్

**- స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక తప్పని పరిస్థితి కాంగ్రెస్ పార్టీకి ఉంది**

**- గోపాల్‌పేట, రెవల్లి, ఎదుల మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకానికి మంగళం పాడనున్నదని బిఆర్ఎస్ పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు శనివారం వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉమ్మడి గోపాల్ పేట మండలం ముఖ్యనాయ కుల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా హాజరైనా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అనివార్యం అని అన్నారు.అందుకే బి.ఆర్.ఎస్ శ్రేణులు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి అని అన్నారు. రేపటి నుండి అన్నిమండలాల ముఖ్యనాయకులు గ్రామాలలో పర్యటించి ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఎట్లా తూట్లు పొడిచింది అని వివరించండి

మిగతా 2లో

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి




**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ప్రతిరోజూ యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలం దరికీ ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు పూర్వకాలంలో రుషులు యోగా సాధనతోనే అడవుల్లో చాలా కాలం పాటు తపస్సులు చేశారని, అలా వారు ఆరోగ్యాన్ని కాపాడుకున్నారన్నారు. యోగా ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థ జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రపంచవ్యాప్తంగా యోగా గుర్తింపు పొందడం మన దేశానికే గర్వకారణమన్నారు.

మిగతా 2లో




## రైతు భరోసాకు రామ్.. రామ్ పలకనున్న కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

అదేవిధంగా మన శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన 420హామీలు,6గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజలలో చులకన అయ్యిందని ఎన్నికల అంతరం గ్యారంటీగా రైతు భరోసా ఎత్తివేస్తారని జోస్యం చెప్పారు ప్రజలలో కె.సి.ఆర్ పట్ల,బి.ఆర్.ఎస్ పార్టీ పట్ల ఆదరణ పెరిగిందని ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని ఎన్నికలలో పోరాడాలని అన్నారు. పార్టీ పట్ల నిబద్ధత,నాయకుణ్ణి పట్ల విధేయత ప్రజల పట్ల విశ్వాసంతో పనిచేసిన నాయకులను అభ్యర్థులుగా నియమించాలని పిలుపునిచ్చారు ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు ఏవిధంగా వ్యవహరించి ప్రజలకు చేరువ కావాల్సిన వ్యూహాలను సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వివరించి ఎన్నికలకు సిద్ధం చేశారు.గ్రామాలవారిగా నాయకుల అభిప్రాయాలు స్వీకరించి వాటికి సూచనలు చేశారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు, శివరాం రెడ్డి,మాజీ జడ్పిటిసి భీమన్న,మాజీ ఎం.పి.పిలు సంధ్య తిరుపతయ్య, సేనాపతి, మాజీ సర్పంచులు రమేష్, శేఖర్, హర్యానాయక్, మతీన్, బంకల.స్వామి, చిట్యాల. రాము ,శ్రావణ్ కుమార్ అన్ని గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

(మొదటిపేజీ తరువాయి)

వ్యాయామానికితోడు యోగా సాధనతో సత్ఫలితాలు ఉన్నాయని నిరూపితమయ్యా యన్నారు. యోగాకు ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా విశేష గుర్తింపు లభించిందన్నారు. ప్రతి ఒక విద్యార్థి ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరు ఉదయాన్నే యోగా చేయడం వల్ల మనకు మంచి ఆరోగ్యం లభిస్తుంది జ్ఞాపక శక్తి కూడా పెరగడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ యోగాన్ని వాకింగ్ను అలవాటు చేసుకుని మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి ఆరోగ్యమే మహాభాగ్యమని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, డి.ఆర్.విజయ్, ప్రభాకర్ గౌడ్ డి.వై రామన్న, దౌలన్న, వీరేష్, ఎంఈఓ రవీంద్ర బాబు జిహెచ్ఎం ప్రతాపరెడ్డి వైద్య అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టివేత

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను,పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున మండల పరిధిలోని కారుకొండ గేటు దగ్గర ఎలాంటి అనుమతులు లేకుండా ఉదండాపూర్ డ్యాం నుండి అక్రమంగా టిప్పర్ లో ఇసుక తరలిస్తున్న,మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పడమటి శివలింగంను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని,ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## కిక్ బాక్సింగ్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్:** ఈనెల 28 29 తేదీల్లో స్థానిక పసుల కిష్టారెడ్డి గార్డెన్లో, రాష్ట్రస్థాయి కిడ్ బాక్సింగ్ పోటీల బ్రోచర్లు ఎంపీడీకే అరుణ శనివారం ఆవిష్క రించారు. కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలను విజయవంతం చేయాలని కోరారు. పోటీలకు వివిధ జిల్లాల నుంచి 600 మంది విద్యార్థినిలు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు జాతీయస్థాయి కిక్. బాక్సింగ్ పోటీలకు. ఎంపిక అవుతారని తెలిపారు. కార్యక్రమంలో. బిజెపి జిల్లా అధ్యక్షులు, శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కిరణ్ కుమార్ రెడ్డి, రాజు, రోహిత్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

**వంగూరు మేజర్ న్యూస్.** అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుకను తరలిస్తుండగా శనివారం ఉదయం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ మహేష్ తెలిపారు. పోలీస్ తనిఖీ లో భాగంగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను మండల కేంద్రంలోని గెలువలాంబ టెంపుల్ దగ్గర పట్టుకుని ట్రాక్టర్ డ్రైవర్ కేశమని హరీష్ ట్రాక్టర్ యజమాని సంక బుడ్డి



చంద్రయ్యలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## పాఠశాలలో నెలకొన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిమాండ్ చేస్తూ శనివారం అమరచింతలో మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ కు విద్యార్థి సంఘాలు వినతి పత్రాన్ని సమర్పించారు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి. రాఘవేందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతూబులు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో వారానికి విద్యార్థులకు మూడు గుడ్లు ఇవ్వాల్సి వుండగా రెండు గుడ్లు మాత్రమే ఇస్తున్నారని ఎంఈఓ కు తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను, ప్యూరిఫైయర్ వాటర్ ను విద్యార్థులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులను తప్పకుండా పంపిణీ చేయాలని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాల గదులు శిథిలావస్థలో ఉన్నావని, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పాఠశాల గదులకు మరమ్మత్తులు చేయాలని కోరారు. విద్యార్థులకు క్రీడలకు సంబంధించిన క్రీడా సామాగ్రిని తప్పకుండా ఇవ్వాలని వారు కోరారు.

## సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్న్యూస్:** మారుతున్న జీవన శైలి, పని వత్తిడి వల్ల అనేక ఆరోగ్య సంబంధమైన సమస్యలు ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలను దూరం చేయడానికి ప్రతి దినం యోగా భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.శనివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మర్రికుంట గిరిజన సంక్షేమ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో కలెక్టర్, అధికారులు విద్యార్థులు పాల్గొని యోగా సాధన చేశారు. జిల్లా యోగా ప్రధాన కార్యదర్శి సుగు యోగాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాంత్రిక జీవితంలో పనిచేస్తూ అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తడానికి అవకాశాలు ఉంటాయని, వాటిని అధిగమించి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి ప్రతి రోజు యోగా చేయాలని సూచించారు. ప్రాచీన కాలం నుండి భారత దేశంలో మన పూర్వీకులు యోగ చేయడం జీవితంలో భాగంగా ఉండేదని, దీనిని 2014 లో భారత ప్రధాని జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా అమలు అయ్యేటట్లు చేశారన్నారు. జూన్ 21 న ప్రపంచ యోగా దినోత్సవం పాటించడానికి కారణం జూన్ 21న సూర్య కాలం మిగతా రోజులకంటే ఎక్కువ సమయం ఉంటుందన్నారు. ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల శరీరానికి ఆరోగ్యంతో పాటు మానసిక శాంతి, ఒత్తిడిని తట్టుకునే శక్తి కలుగుతుందన్నారు. అదేవిధంగా యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్టు తెలిసిన, వాడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, యోగా కార్యదర్శి సుగుణ, ఆయుష్ విభాగం డా. మంజుశ్రీ, డా.ఒమర్ అలీ, డా.జ్యోతి, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ సంగీత దినోత్సవం



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని బాల కేంద్రంలో శనివారం బాల సుబ్రహ్మణ్యం అభిమాన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరి నారాయణభట్టాడ్ మాట్లాడుతు గంధర్వకళ, సంగీతం .కనుమరుగవుతున్న భారతీయ సాంప్రదాయ కళలకు జీవం పోస్తున్నది బాలు అభిమాన సంఘమని సంగీతంలో మహా త్తరశక్తి దాగిఉందని చదువుతోపాటు చిన్నారులు తమకు నచ్చిన కళలు నేర్చుకోవాలని మాజీ మున్సిపల్ వైస్ చేర్మెన్, లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ జిల్లా సేవా బారతి ప్రతినిధి డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి అన్నారు శనివారం బాలకేంద్రంలో బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అంతకు ముందు వినాయక నటరాజ సరస్వతి మాత చిత్రపటాలతో పాటు సంగీత వాయిధ్య పరికరాలకు పూజలు నిర్వహించి ప్రముఖ కూచిపూడి నృత్య కళా కారిణి డాక్టర్ దిపిక ప్రసాద్ శెట్టి, సీనియర్ గాయకులు చంద్రశేఖర్ హార్మోని వాయి ద్యకారుడు వసంత్ కుమార్ లను ఘనంగాసత్కారించారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పండ్లు పంపిణి చేశారు ఈకార్యక్రమంలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురా లు గీత విశ్వనాథ్ డాక్టర్ ప్రసాద్ శెట్టి ఎంవి,నా గరాజు,సంగ నర్సింహులు వసంత్ కుమార్ జ్ఞానా మృత తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు దళిత రేణుకమ్మ కుటుంభాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**పెద్దమందడి మేజర్న్యూస్:** వ్యక్తిగత ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వపరంగా అందే సహాయం కోసం కృషి చేస్తానని హామీ. పెద్దమందడి మండలం గట్లఖానాపూర్ గ్రామానికి చెందిన ఇంటినికి.రేణుకమ్మ ఇటీవల హత్యగావింపబడ్డది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ్రామానికి చేరుకొని దళిత పెదకుటుంబంలో సంఘటన జరగడం దురదృష్టకరం అని విచారం వ్యక్తం చేశారు.భర్త లక్ష్మయ్య, కూతుర్లు, కుమారులను పరామర్శించి ధైర్యం చెప్పి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డి.ఎస్.పికి ఫోన్చేసి ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టపరంగా చర్యలు తీసుకొని శిక్షించాలని కోరారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చి ప్రభుత్వపరంగా రావలసిన పక్కాగృహం, నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ధైర్యం కోల్పోకుండా పిల్లలను చదివించాలని నా సహకారం ఉంటుందని తెలిపారు. నిరంజన్ రెడ్డి వెంట మాజీ సర్పంచ్ వెంకటేష్, కోమటి .శ్రీను, హనుమంతు, శివరాములు, వడ్ల.గోవిందు, చిన్న కృష్ణ ఉన్నారు.

## సస్య రక్షణ చర్యలతో అధిక దిగుబడి

### - పత్తి పంటను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి అనిల్



**లింగాల, మేజర్ న్యూస్:** పంటలకు సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి సాధ్యమని మండల వ్యవసాయ అధికారి అనిల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సురాపూర్ శివారులో సాగు చేసిన పత్తి పంటను సందర్శించి రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏవో అనిల్ మాట్లాడుతూ పత్తి పంటను ఎట్టి పరిస్థితుల్లో కూడా జూలై 15 తర్వాత విత్తుకోరాదని దిగుబడులు ఆశించిన స్థాయిలో రావని అన్నారు. సాధారణంగా పత్తి విత్తనాలకు ఇమిడాక్లోప్రిడ్ మందుతో విత్తన శుద్ధి చేసి ఉంటుందని తెలిపారు. అలాంటి వాటికి తెగుళ్ళ నివారణకు కూడా కిలో విత్తనానికి 10 గ్రా ట్రైకోడెర్మా విరిడే తో విత్తే ముందు కొంచెం జిగురు కలిపి విత్తన శుద్ధి చెయ్యటం వల్ల పంట తొలి దశలో నెల వరకు ఆశించు పురుగులు, తెగుళ్ళ నుండి రక్షింపబడుతుందని తెలిపారు.పత్తి పంటకు కాంప్లెక్స్ ఎరువులను ఎట్టి పరిస్థితుల్లో పై పాటుగా వేయరాదన్నారు. ఎరువులను భూమి లోపల మొక్క కు దగ్గరగా పడునట్లు గొర్రుతో గాని చేతి తో గానీ వెయ్యాలని అన్నారు. భూమిలో అధిక తేమ ఉన్నప్పుడు వేరుకుళ్ళు తెగులు ఆశిస్తుంది అని దానికి గాను కిలో విత్తనానికి 2 గ్రా కార్బెండాజిమ్ లేదా 10 గ్రా ట్రైకోడెర్మా విరిడే తో చేసుకోవాలని అలానే కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా లీటర్ నీటిలో కలిపి తెగులు సోకిన మొక్కల మొదళ్ళ చుట్టూ నేల పై తడుపుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు జాగ్రత్తలను వివరిస్తున్నా మని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్ ,రైతులు రాజశేఖర్ రావు, మల్లేష్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నిర్మాణానికి భూమి పూజ



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా శనివారం లబ్ధిదారులు ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు ఆరు మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డికి మండల ఇన్చార్జి సతీష్‌కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలరాజు ఫీల్డ్ అసిస్టెంట్ రాములు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ యాప చెట్టు సామేలు బోడోల్ల సాయిబాబా గంధం బాలమాషన్న ఇంగరి గల్ల బాలరాజు బోడోల్ల అంజి కోడిగంటి సాయికుమార్ జోగు రామస్వామి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ ఎం డిగ్రీ కళాశాలలో తెలంగాణ జాతిపిత, ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గౌడు మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, మూడు తరాల తెలంగాణ ఉద్యమానికి మూల విరాట్ , తెలంగాణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ జాతి గర్వించే గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు యాదయ్య, బాల్ రాజ్, రామకృష్ణ , శ్రీనివాస్, ఇదమయ్య, వెంకటయ్య, శరత్, అమీర్ ఉన్నారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థిని



**వంగూరు మేజర్‌న్యూస్.** మండలంలోని డిండిచింతపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదివిన పున్న అవంతిక నవోదయ పాఠశాలలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ చిన్నయ్య శనివారం తెలిపారు. నవోదయ పాఠశాలకు ఎంపికైన శుభ సందర్భంగా మండల విద్యాధికారి మురళీ మోహనాచారి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నాగభూషణం శివ తల్లిదండ్రులు సంధ్య సురేష్ గ్రామ పెద్దలు హర్షం ప్రకటించారు.

## ఆరోగ్యకరమైన జీవనానికి యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** భారతీయుల పురాతన సంపద అయిన యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పిలుపునిచ్చారు ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందేశాన్ని అందించారు. శనివారం, నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మాట్లాడుతూ "యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం కాదు. ఇది మనసు, శరీరం, ఆత్మల మధ్య సమన్వయాన్ని సాధించే ఒక ప్రాచీన పద్ధతి. ఈ రోజుల్లో మనం ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆందోళన, శారీరక రుగ్మతలకు యోగా ఒక అద్భుతమైన పరిష్కారం" అని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన యోగ కార్యక్రమంలో సైతం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల అధికారులు, విద్యార్థులు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా నిపుణులు వివిధ ఆసనాలను ప్రదర్శించి, వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమం, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరిండెంట్లు, తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని ఆర్డీవోకు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల కేంద్రంలోని రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలని డిమాండ్ చేస్తూ శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శ్రీను నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబి దేవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న మూడు నెలల రేషన్ బియ్యం రేషన్ డీలర్ల నిర్లక్ష్యంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కొంతమంది రేషన్ డీలర్లు సమయపాలన పాటించకుండా లబ్ధిదారులను మళ్లీమళ్లీ తిప్పుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు, రేషన్ బియ్యం ఇచ్చినప్పుడు లబ్ధిదారులకు రసీదులు ఇవ్వడం లేదన్నారు, చివరి లబ్ధిదారుడు వరకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని దానికోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు, ప్రతి రేషన్ షాపు వద్ద ప్రధానమంత్రి ఫోటో కనపడేలా పెట్టాలని బియ్యం తూకంలో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు, ఈనెల 30వ తేదీ చివరి రోజు వరకు పూర్తిగా తెరిచి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, రూరల్ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, సీనియర్ నాయకులు కుడుముల రాంరెడ్డి, కృష్ణ బాలరాజ్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు అభిగౌడ్, కొల్లూరి శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు రాఘవేందర్ సాగర్, మల్లేష్, తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన దాతలు



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నాగరాల సెంటర్3 పాఠశాలలో శనివారం దాతల సహకారంతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని నాగరాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వెంకట స్వామి, సెంటర్3 ఇంఛార్జి ఎన్. విష్ణువర్ధన్ నాయుడు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ భోజన కార్యక్రమానికి సరిపడా వంట పాత్రలు మరియు గ్యాస్ స్టవ్ ని వి. వినోభా రెడ్డి వితరణ చేశారు. ప్లేట్లు, గ్లాసులు , బియ్యం మరియు వంట పదార్థాలను అస్కని కృష ప్రసాద్ వితరణ చేయగా లక్ష్మి నారాయణ,భాను ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులకు కాపీ రైట్స్ నోటు పుస్తకాలను సెంటర్ ఇంఛార్జి ఎన్. విష్ణువర్ధన్ నాయుడు స్వంతంగా అందించారు. కార్యక్రమ అనంతరం పాఠశాల పరిసరాలలో చెట్లను నాటారు. అతి తక్కువ సమయంలో రాష్ట్ర స్థాయి గుర్తింపు రావడం అభినందనీయం అని మండల విద్యాధికారి హనుమంతు అన్నారు. సెంటర్3లో పాఠశాల ఏర్పాటు చేసిన అతి తక్కువ సమయంలోనే రాష్ట్ర స్థాయి గుర్తింపు రావడం ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనమని మండల విద్యాధికారి పేర్కొన్నారు. సృజనాత్మక పెయింటింగ్స్‌తో పాఠశాలగోడలను అందంగా తీర్చిదిద్దిన సెంటర్ ఇంఛార్జి ఎన్. విష్ణువర్ధన్ నాయుడు కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్రం గౌడ్, మండల పరిషత్ అధికారి రాజు, పంచాయితి సెక్రెటరీ యాదగిరి , గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు నవీన్ , మండల ఉపాధ్యాయులు పి. శివ శంకర్ యాదవ్, వసంతపురం రాజు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు యోగాను నిజ జీవితంలో అలవాటుగా మార్చుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పారుచర్ల గ్రామంలో అంతర్ జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమేశ్వర చెరువు కట్టపై జిల్లా యోగా కార్యక్రమాలు నిర్వహణ యోగా ద్వారా పని ఒత్తిడి నుండి ఉపశమనం కలగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఆనందమాయమైన జీవితానికి ప్రతి ఒక్కరు యోగాను నిజ జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని పారుచర్ల గ్రామపంచాయతీ ఆద్వర్యంలో సోమేశ్వరం చెరువు కట్ట పై నందు యోగా కార్యక్రమాలు నిర్వహించడం ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు పాల్గొని యోగా చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు మాట్లాడుతూ. ఆరోగ్యంగా ఉంటూ ఆనందమైన జీవితానికి యోగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీనివాసులు, ఏపీఓ శరత్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ మస్తాన్ వలి, ఏపిఎం శోభ, టి ఏ అలిం పాషా, ఐకెపి సీసీలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
22 జూన్ 2025

## జెఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం




**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతల మండలంలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 520 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా కేంద్రంలో జేఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి,డిఈఓ రమేష్,మాజీ ఐపీఎస్ జెడి లక్ష్మీనారాయణ, వందేమాతరం ఫౌండేషన్ మాధవరెడ్డి చేతులమీదుగా లహరి గార్డెన్‌లో విద్యార్థులను సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శ్యాంసుందర్ గౌడ్ పాల్గొన్నారు

## శ్రీ తిమ్మప్ప స్వామి కి భక్తుల పూజలు



**మల్దకల్ మెజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లోద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మల్దకల్ గ్రామానికి చెందిన దామ రామ లింగేశ్వర దంపతుల ఆధ్వర్యంలో అన్న దానం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు దీరేంద్ర దాస్, రవి, చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

## అజ్జకోల్‌లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

### - రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలభాగంగా ఇందిరమ్మ ఇండ్లు దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు భూమి పూజలో పాల్గొన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి, ఈ సందర్బంగా కృష్ణ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అన్ని తెలిపారు. ఇపుడు వచ్చిన ఇల్లు కేవలం ఆరంభం మాత్రమే రాబోయే మూడు సంవత్సరాలలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తారు అని తెలిపారు,ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మాజీ సర్పంచ్ సత్యం, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, సాయి బాబా, సుదర్శన్ గౌడ్,ఉప్పరి కురుమూర్తి, వడ్ల బ్రాహ్మయా, సతి గౌడ్, ప్రభాకర్,రాజు,రాజేష్, నాగన్న, రవి,శీను తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా నిధులు రూ.352.557 కోట్లనిధులు జమ : కలెక్టర్

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందుకే రైతు భరోసా సహాయం సకాలంలో విడుదల చేస్తుందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. వ్యవసాయ రంగం రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు నాగర్ కర్నూల్ జిల్లాలోని 2,84,557 మంది రైతుల ఖాతాల్లో రూ.352.557 కోట్ల నిధులు జమ అయ్యాయని శనివారం నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. వానాకాలం 2025 సీజన్కు సంబంధించి జిల్లాలో మొత్తం మంది రైతులకు నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల ప్రయోజనాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతి ఎక రానికి 6000 రూపాయలను రైతుల ఖాతాల్లోకి విడుదల చేస్తూ వ్యవసాయ పనుల సహకారాలకు తోడ్పాటు అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ భూముల పంటలకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు తదితర వ్యవసాయ పనుల కోసం రైతు భరోసా నిధులను ఖర్చు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా కోరారు.

## ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు సాధించిన విద్యార్థులు

### - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి






**ధరూర్ మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రము లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల అభివృద్ధి లో భాగంగా దాతల సహాయంతో ఏర్పాటు చేసిన వంటశాల భవనం, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, స్టాప్ రూమ్ లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.అదేవిధంగా విద్యార్థులు ప్రభుత్వం తరఫున పుస్తకాలను, యూనిఫాంలో మరియు బస్సు పాస్ బస్ లను ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. అలాగే పదవ తరగతి ఫలితాలలో మండల స్థాయి మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు ఎన్. ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ధరూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేయడం జరిగింది. విద్యార్థి విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలలో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల అభివృద్ధిలో భాగంగా కొంతమంది దాతల సహకారంతో పాఠశాలలో సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ వంటశాల స్టాఫ్ రూమ్ వంట ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రస్థాయిలోనే ఉత్తమ పాఠశాలలుగా ధరూర్ మండలం పాఠశాల ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాల ప్రధానమంత్రి పథకంలో కూడా ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు. పదో తరగతి ఫలితాలలో 550 మార్కులు సాధించిన తులం బంగారం నా వంతు బహుకరిస్తానని అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే మండల నాయకులు అదేవిధంగా సహకారాలు అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గం లో ధరూర్ మండల కేంద్రములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం జరుగుతుంది ఈ ప్రాంతంలోని విద్యార్థులకు దూరం ప్రాంతం వెళ్లి విద్యను చదువుకోడానికి ఇబ్బంది లేకుండా ప్రవేట్ పాఠశాలలో ఏ విధమైన విద్యను అందిస్తారు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో లను అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది తెలిపారు.పదో తరగతి ఫలితాలలో మండల స్థాయి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థానిక ఎదగాలని కోరారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి రవీంద్రబాబు,జిహెచ్ఎం ప్రతాపరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, డి.ఆర్ విజయ్, ప్రభాకర్ గౌడ్ డి.వై రామన్న, దౌలన్న ,వీరేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో పిపి యూనిట్ సేవలు ఆకస్మిక తనిఖి

### - ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డాక్టర్ ఎం.వెంకట్ దాస్



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గది నెంబర్ 22 లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నిర్వహిస్తున్న పీపీయూనిట్ ద్వారా గర్భిణీలు, నవజాత శిశువులు, చిన్నారులకు అందిస్తున్న ఆరోగ్య సేవలను, సిబ్బంది పనితీరును శనివారం ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకట దాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. శనివారం నవజాత శిశు వులకు మరియు చిన్నారులకు ఇస్తున్న సార్వత్రికల టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన ప్రతి శిశువుకు 24 గంటల్లోపే తప్పనిసరిగా బీసీజీ, హెపటైటిస్ బి, పోలియో వ్యాక్సిన్ లను అందించాలని సిబ్బందికి సూచించారు. వ్యాక్సిన్ నిల్వ చేస్తున్న తీరును, శతలీకరణం పరిస్థితిని వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరామ్ వివరించారు. వ్యాక్సిన్ పంపిణీ మరియు నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది జిల్లా సాధారణ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న హెల్ప్ డెస్క్ సేవలను ఇతోదికంగా వినియోగించు కోవాలని ఆయన సూచించారు .ప్రతి హైరిస్కు కేసును వైద్యాధికారులు హైరిస్కు గ్రూపులో గర్భిణీ యొక్క వివరాలను తెలియజేసి 24 గంటల పాటు గర్భవతులను సుఖ ప్రసావాలు అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. హెల్ప్ డెస్క్ సేవలకు 9014932408 లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరామ్ పర్యవేక్షకులు మరియమ్మ, వనిత ,ఆరోగ్య కార్యకర్తలు నర్సింగమ్మ, కల్పన, సునీత హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలి

### - సీపీఐ మరియు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్

### - 25 కి.మీ పాదయాత్రతో బయలుదేరి విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందజేత



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రాథమిక పాఠశాల మరియు గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ, పాఠశాలలో ఉపాధ్యాయుల కొరకు లేకుండా చూడాలని, సీపీఐ మల్దకల్ మండల కార్యదర్శి ఎల్కూర్ రంగన్న,ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మల్దకల్ మండలంలోని ఎల్కూర్ నుండి మల్దకల్ మీదుగా గద్వాల జిల్లా కేంద్రానికి దాదాపు 25 కిలోమీటర్ల వరకు పాదయాత్ర ద్వారా చేరుకొని విద్యార్థుల సమస్యలను పరిష్కరించి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు మల్దకల్ మండలంలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్దకల్ మండల విద్యాధికారి జీ. సురేష్ కు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సమస్యలు తలెత్తకుండా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులను అందజేయటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కొన్ని పాఠశాలలో భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సమస్యలు కొరత తీవ్రంగా ఉందని వాటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆయా పాఠశాలలో లైంగిక వేధింపుల సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.

## చెత్త సేకరణ అవగాహన సదస్సు



**మద్దూర్, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలో 20,వ రోజులో భాగంగా ఇంటింటికి తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనం కు అందించగలరని కమిషనర్ కోరారు. మున్సిపాలిటీలోని కాపు గేరీ వీధిలో ఇంటింటికి తిరిగి మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మున్సిపాలిటీ సిబ్బంది కలిసి చెత్త సేకరణ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణం అభివృద్ధికి శ్రీకారం



**కోస్గి రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కోస్గి మునిసిపాలిటీ పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవతో (డి పి అర్ ) పురపాలికకు దాదాపు 305.34 కోట్లతో చేపట్టనున్నపనులకు పట్టణ ప్రధాన శివాజీ కూడలిలో కొడంగల్ నియోజి కవర్గ ఇంచార్జ్ ఎనుమల తిరుపతి రెడ్డి శంకుస్థాపన చేశారు అనంతరం అయన మాట్లాడుతూ సీఎం నియోజకవర్గం లో కీలకమైన కోస్గి పురపాలికను అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి 305.34కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు తాగునీటి సరఫరా , పారిశుధ్య నివారణకు భూగర్భ మురుగు వ్యవస్థ విద్యుత్ దీపాలు పట్టణ నలువైపులా స్వాగత తోరణాలు వంటి ఏర్పాటు ప్రణాళిక రూపొందించారని అన్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ పురపాలక అభివృద్ధి కొరకు నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని అన్నారు సభా వేదికలో కాడా అధికారి వెంకట్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు మినీ వాటర్ ట్యాంక్ వితరణ



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విద్యార్థుల సౌకర్యం కోసం మంచి నీటి త్రాగుట కొరకు మన్నాని రాగమ్మ నారాయణ, జ్ఞాపకార్థం మన్నాని రుక్మిణి అంపయ్య,వారి కుటుంబ సభ్యులచే మినీ ట్యాంక్ వితరణ చేశారు. ఈ వాటర్ ట్యాంకును కట్టా సురేష్ కుమార్, వారితోపాటు మనసాని రాగమ్మ నారాయణ మనుమడు మనసాని నాగరాజు మినీ ట్యాంక్‌ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు సౌకర్యంగా ఉండే మినీ ట్యాంకును వితరణ దాతలకు కృతజ్ఞతలు తెలిపి, దాతల మనుమడు మనసాని నాగరాజు, ప్రారంభకులు కాంగ్రెస్ నాయకులు కట్ట సురేష్ తో పాటు వచ్చిన వారికీ సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్, బిలకంటి శ్రీనివాస్, కల్వాల కిషోర్,మనసాని కిరణ్, రంజిత్, మహేష్, తిమ్మన్న, లెక్చరర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పాతిన హెచ్చరిక బోర్డు తొలగించి కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

### - మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పళ్ల బిజుర్గ్ శివారులోని 139 సర్వే నెంబర్ లో 4.25 ఎకరాల భూమి ప్రభుత్వ స్థలమని తహశీల్దార్ గుర్తించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తే దానిని తొలగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ శనివారం తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. అది ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు పెట్టినా ఈ నెల 20న కృష్ణ కోర్ వార్ అనే వ్యక్తి ముందుండి జేసిబి తో తొలగించారని పేర్కొన్నారు.అలాగే హద్దులు రాళ్ళను తొలగించారని పేర్కొన్నారు.ఆవ్యక్తి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పార్కింగ్ స్థలం కాదు ఇది... ఆత్మడి విగ్రహం ఉంచిన స్థలం

**- రోడ్డు పనులకు అడ్డంగా మహాత్ముల విగ్రహాలు**
**- అధికారుల నిర్లక్ష్యం చరిత్ర సృష్టించిన నాయకులకు శాపం..!**



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణ నత్త నడకన కొనసాగడంతో జాతీయ నాయకులకు తీవ్ర అవమానం జరుగుతుంది. చరిత్రలో నిలిచిన వారికి వారి విగ్రహాలు నిలబెట్టేందుకు సరైన స్థలం చూపించేందుకు కూడా ప్రస్తుత అధికారులకు సమయం లేకపోవడంతో ఆ నాయకుల విగ్రహాల చుట్టూ పార్కింగ్ స్థలాలుగా మారుతున్నాయి. గత కొన్ని నెలలుగా జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ జ్యోతిరావు పూలే నెహ్రూ ఇందిరా గాంధీ విగ్రహాలతో పాటు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి విగ్రహాలు రోడ్డుపై ఉండడంతో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా అధికారులు వాటిని తొలగించి సముచిత స్థానంలో తిరిగి పునప్రతిష్టిస్తారని అందరూ భావించారు. కానీ కొందరు కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు ముందు తమ నాయకుడిది అంటే తమ నాయకుడిది విగ్రహాలు తీయరాదని పోటీ పడడంతో పాటు అధికారులపై ఆగ్రహావేశాలు వెలిబుచ్చడంతో వారు సైతం తమకు పట్టనట్టు వదిలేశారు. దీంతో నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణించే వందలాది వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. జ్యోతిరావు పూలే ఆయన చరిత్ర తెలియనివాడు అంటూ లేరు భారతదేశంలో మహిళలకు విద్యాబుద్ధులు నేర్పేందుకు తన భార్యను ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహానుభావుడు ఆయన అలాంటి ఆయన విగ్రహానికి నేడు రక్షణ కరువైందని చెప్పుకోవాలి . సిగ్నల్ గద్ద పై ఉన్న ఆయన విగ్రహాన్ని తరలించడానికి కొందరు నాయకులు అడ్డం పడడంతో విగ్రహాల తరలింపు వాయిదా పడ్డది. దీంతో నేషనల్ హైవే అధికారులు విగ్రహాల తరలింపు కోసమని కొంత నిధి ఏర్పాటు చేశారు. దీంతో నాయకులు జ్యోతి రావు పూలే విగ్రహం తరలింపుకు ముందుకొచ్చారు. తీరా తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించగా విగ్రహ తరలింపుకు రూపాయలు 61,000 కేటాయించినట్లు తెలియడంతో పంచాయతీ తిరిగి మొదటికి వచ్చింది. రోడ్డు పై విగ్రహానికి పోలీస్ బారికెట్లు అడ్డం పెట్టడంతో ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే వాహనాలన్నీ జ్యోతిరావు పూలే విగ్రహం చుట్టూ ఆపి వెళ్లడంతో అదికాస్తా రోడ్డు కాకుండా పార్కింగ్ స్థలం గా మారింది. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు విస్తరణకు అడ్డంగా ఉన్న జాతీయ నాయకుల విగ్రహాలను తరలిస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.

# యోగా నిత్యజీవితంలో భాగం కావాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ - యోగా ప్రపంచానికి ఇచ్చిన బహుమతి -నామాజీ




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ ఆచరించాలనీ నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు.ప్రధాని నరేంద్రమోడీ 2015 లోనే ప్రపంచానికి యోగాను బహుమతిగా ఇచ్చారని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.జిల్లా కేంద్రంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతాంజలి యోగా సమితి- భారత స్వాభిమాన్ ట్రస్టు ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని అభినందన్ గార్డెన్స్‌లో ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్, మున్సిపల్ కమిషన ర్ భోగేశ్వర్లు తదితరులు హాజరై యోగాసనాలు వేశా రు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాట్లాడుతు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఐక్యరాజ్యసమితి యోగా ప్రాముఖ్యాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగాప్రకటించిందన్నారు. నేడు ఎన్నో దేశాలలో యోగా దినోత్సవం జరపడం ద్వారా యోగా కు నిత్య జీవితంలో ఉన్న ప్రాధాన్యత తెలియజేస్తుందన్నారు. ప్రతి పాఠశా లలోనూ విద్యార్థులకు చదు వుతో పాటు యోగా కూడా చేయించాలన్నారు. యోగా అనేది శారీరక వ్యాయామమే కాదు, ఒక జీవన విధానం అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేసి ఆరోగ్యంగా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరిదని చెప్పారు. మనఆధ్యాత్మిక,శారీరక,మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర చడంలో ఒక అద్భుతమైన సాధనం యోగ. నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మెరుగుపర చుకుందాం అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ పర్ణికా రెడ్డి మాట్లాడుతూయోగ జీవన విధానంలో మన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యా త్మిక, ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, అలాగే ఆచరించాలన్నారు.బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగు రావు నామాజీ మాట్లాడుతు ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసి ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి బహుమతి ఇచ్చారని అన్నారు.నేడు ప్రపంచ దేశాలు యోగా ను ఆచరించడం గర్వకారణమని అన్నారు.

## ఆర్టిఐ చట్టం -2005 బోర్డు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలి

### - సామాన్యునికి వజ్రాయుధం లాంటిది సమాచార హక్కు చట్టం
### - ఆర్టిఐ చట్టం ఆక్టివిటీస్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు జి. రవికుమార్



**మదనాపురం మేజర్‌న్యూస్:** సమాచార హక్కు చట్టం -2005 బోర్డు మండలంలో మరియు గ్రామంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని ఆర్టిఐ చట్టం ఆక్టివిటీస్ ఫోరమ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు జి. రవికుమార్ ఆత్మకూర్ మండలంలోఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం మరియు ఎంఈఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు వ్యవసాయ అధికారి కార్యాలయం వివిధ శాఖ అధికారులకు కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుత సమాచార హక్కు చట్టం-2005 పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి రూపొందించబడింది.ఈ చట్టం ద్వారా,పౌరులు ప్రభుత్వ కార్యకలాపాల గురించి తెలుసుకోవచ్చు మరియు అవినీతిని అరికట్టవచ్చు అని కోరారు.ఈ చట్టం ప్రజల్లో ప్రశ్నించేతత్వాన్ని పెంచడమే సమాచార హక్కు చట్టం 2005 సూచిస్తుందని అన్నారు.కావున ఆర్టిఐ చట్టం ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బోర్డులు ఏర్పాటు చేసి దానిపై సమాచార అధికారి,సహాయ సమాచార అధికారి,అప్పిలేట్ అధికారి పేర్లు,ఫోన్ నెంబర్లు రాయించి ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని తెలిపారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సామాన్యులు చట్టానికి లోబడి ఏ సమాచారాన్ని అయినా పొందే అవకాశం కల్పించిందని సూచించారు. సామాన్యునికి వజ్రాయుధం లాంటి చట్టమైన సమాచార హక్కు చట్టంమని అన్నారు. కావున బోర్డు లేని కార్యాలయంలో ఇప్పటికైనా జిల్లాలోని ఆయా శాఖల అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేసి సామాన్యులను చైతన్యవంతులు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమరచింత మండల అధ్యక్షుడు మహమ్మద్ పాషా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
22 జూన్ 2025

## అక్రమ సంబంధం,ఆపై అనుమానే హత్యకు దారి

### నిందితుడు రంగస్వామిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలింపు

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన..డీఎస్పీ మొగులయ్య



**కేటీదొడ్డి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాతపాలెం గ్రామంలో ఈనెల 16న జరిగిన బోయ అనిత అనే మహిళ అనుమానస్పద మృతిలో అదే గ్రామానికి చెందిన రంగస్వామి అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించి డీఎస్పీ మొగులయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటిదొడ్డి మండల,పాతపాలెం గ్రామానికి చెందిన అనిత, రంగస్వామి మధ్య గత కొద్దిరోజులుగా అక్రమ సంబంధం నడిచేదని ఈ మధ్య కాలంలో అనిత తీరులో మార్పు గమనించిన రంగస్వామి అనితను అనుమానించి అనిత గొంతు నులిమి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని డిఎస్పీ తెలిపారు. కేటీ దొడ్డి పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసుకుని విచారణ చేపట్టగా రంగస్వామిపై అనుమానం రాగ పోలీసులు రంగస్వామిని విచారించారు అనితను తనే హత్య చేసినట్టు అంగీకరిచ్చినట్టు దీంతో రంగస్వామిని అరెస్ట్ చేసి నేడు రిమాండ్ కు తరలిస్తునట్టు డీఎస్పీ మొగులయ్య తెలిపారు.

### బస్సు సౌకర్యం కల్పించాలని డీఎంను కలిసి వినతిపత్రం సమర్పించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** బస్సు సౌకర్యం లేక ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో చదివే వందలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్యను శనివారం వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. నారాయణపేట జిల్లా ధన్వాడ మండల పరిధిలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను ఇటీవల భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాఠశాల, కళాశాల నిర్వాహకులు రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అందులో భాగంగా పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులతో పాటు అధ్యాపకులు పాఠశాల, కళాశాలకు రావడానికి బస్సు సౌకర్యం లేక ఉదయం, సాయంత్ర సమయాల్లో ఇబ్బందులు పడుతున్నారని తమకు వివరించారని తెలిపారు. నారాయణపేట డిపో నుంచి ధన్వాడ మీదుగా కిష్టాపూర్ వరకు ఆర్టీసీ బస్సును నడపాలని కోరుతూ నారాయణపేట ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్యను వినతిపత్రం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను పరిగణనలోకి తీసుకొని బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఫౌండేషన్ సభ్యులు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, గోపాల్ గౌడ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, వై.సంతోష్, కృష్ణ యాదవ్, శ్రీనివాస్, వెంకటరావు, రాజు తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్**



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని 18వ వార్డు లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులు, మాజీ కౌన్సిలర్ చందన శ్రీధర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వము కృషి చేస్తుందన్నారు, 18 వ వార్డులో 18 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్లను అందించడం జరిగిందని మాజీ కౌన్సిలర్ చందన శ్రీధర్ రెడ్డి తెలిపారు, వార్డులోని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని పేర్కొన్నారు, వార్డులోని ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తేవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు గోరటి శ్రీనివాసులు, బాలు నాయక్, రమాకాంత్ రెడ్డి మసూద్, జమ్ముల శ్రీకాంత్, పుస్తకాల రాహుల్, శివ ప్రసాద్, ఆంజనేయులు, దున్న సురేష్, శేఖర్, నవీన్, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగాను భాగం చేసుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని స్మృతి వనంలో నిర్వహించిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆయన పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన యోగా ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.భూమిని సాగు చేయడానికి మనం ఎంత శ్రద్ధ తీసుకుంటామో,అలానే మన శరీరం అనే భూమిని ఆరోగ్యంగా ఉంచుకోవడంలో కూడా అంతే శ్రద్ధ అవసరమని తెలిపారు. భూమిని శుద్ధి చేసి విత్తనాలు వేసినప్పుడు మంచి పంట వచ్చినట్లు,మన శరీరాన్ని యోగా ద్వారా శుద్ధి చేసి,మంచినే ఆచరిస్తూ,శుభ ఆలోచనలు పెంపొందిస్తే ఆరోగ్యం అనే అమూల్యమైన ఫలితాన్ని పొందవచ్చని తెలిపారు.ఒక డాక్టర్ వ్యాధి వచ్చిన తరువాత దానికి చికిత్స అందిస్తారని ,కానీ యోగా మాస్టర్ ముందుగానే శరీరం,మనస్సు ఆరోగ్యంగా ఉండేలా మార్గం చూపిస్తారని తెలిపారు.యోగా అనేది కేవలం వ్యాయామం కాదని ,ఇది మన శరీరానికి ఆరోగ్యాన్ని,మనసుకు ప్రశాంతతను ఇచ్చే మార్గమని అన్నారు.యోగా చేయడం ద్వారా మన జీవితానికే కొత్త దారితెరుస్తుందని తెలిపారు. యోగాన్ని మన దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, శారీరకంగా బలంగా,మానసికంగా నిలకడగా ఉంటామని అన్నారు.ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు యోగా చేసేందుకు సమయాన్ని కేటాయించాలని సూచించారు.యోగా వంటి శ్రద్ధా జీవనశైలిని పాటిస్తే,ముందుగా మన ఆరోగ్యం మెరుగవుతుందని తెలిపారు.ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉన్నప్పుడు మన కుటుంబం సంతోషంగా ఉంటుందని,మన పని స్థలంలో మన పనితీరు మెరుగవుతుందని చెప్పారు. మనపై ఆధారపడే వారు సురక్షితంగా,ఆనందంగా ఉంటారని,ఈ విధంగా ఒక వ్యక్తిలో మొదలైన సానుకూలత చివరికి సమాజానికే శాంతిని, సుభిక్షాన్ని అందిస్తుందని తెలిపారు. అనంతరం ఐడీఓసి కార్యాలయంలో యోగా దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో కలిసి యోగా చేశారు. అనంతరం యోగా యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ భూపాల్ రెడ్డి,ఈడీ ఎస్సీ రమేష్ బాబు,జిల్లా పరిశ్రమల శాఖ జి.యం రామ లింగేశ్వర్ గౌడ్,జిల్లా వ్యవసాయాధికారి సక్రియా నాయక్,డాక్టర్ మోహన్ రావు,సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్,ఆశా వర్కర్లు,కలెక్టరేట్ సిబ్బంది,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలవుతున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకపోవడం దారుణం

### సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం




**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు అధ్యక్షులు వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలు అవుతున్న వేతనాలు ఇవ్వకపోవడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ, మంచినీరు అందిస్తూ వీధి దీపాలు వెలిగిస్తూ ప్రజల శ్రేయసే తమ శ్రేయస్సుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు ఇవ్వకుండా వారితో పస్తులతో పనిచేయించుకోవడం దారుణమని విమర్శించారు. గత మూడు సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులకు యూనిఫార్మ్స్, చెప్పులు, బూట్లు చీపురు కట్టలు తదితర పనిముట్లు ఇవ్వడం లేదని సొంత డబ్బులతో పనిముట్లు కొనుక్కొని పనిచేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కరోబాలను ప్రత్యేక కార్యదర్శులుగా గుర్తించాలన్నారు అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం ఎంపీడీవో రహ్మా తుద్దీన్, ఎంపీ ఓ విజయలక్ష్మిలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కర్మల సంఘం మండల అధ్యక్షులు అశోక్, నాయకులు హనుమంతు చెప్ప ఆశప్ప అనీఫ్ నర్సింలు బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా మార్చుకోవాలి

### - అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** యోగా ద్వారా పని ఒత్తిడి నుండి ఉపశమనం కలగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఆనందమాయమైన జీవితానికి ప్రతి ఒక్కరు యోగాను నిజ జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పతాంజలి యోగా వారి సహకారంతో జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన యోగా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటూ ఆనందమైన జీవితానికి యోగా ఉపయోగపడుతుందని, చిన్న పిల్లలకు డబ్బును కాకుండా యోగాను అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ట్రైనర్స్ పోలీసు అధికారులు, సిబ్బందితో యోగా ఆసనాలు, ధ్యానం, శ్వాస పైన ధ్యాస, సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, తదితర ఆసనాలు చేయించడం జరిగిందని, ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జూన్ 26 మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం పాటు నిర్వహించునున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువతని అటు వైపు వెళ్లకుండా చైతన్యం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ.వై.మొగిలయ్య, సాయుధ దళ డీఎస్పీ. నరేందర్ రావు, కార్యాలయ ఏఓ. సతీష్ కుమార్, ఎస్బి. ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్, అలంపూర్, శాంతినగర్ సీఐలు టంగుటూరు శ్రీను, రవి బాబు, టాటా బాబు, ఆర్.ఐ. వెంకటేష్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల, విభాగాల ఎస్సైలు, 280 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## కొత్తకోట వాకర్స్ క్లబ్స్ మరియు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**కొత్తకోట రూరల్, మేజర్ న్యూస్ :** నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలోని శివగార్డెన్ ఫంక్షన్‌హాల నందు పట్టణంలోని పలు సమూహాలు వాకర్స్ అసోసియేషన్‌లు అందరూ కలసి దాదాపు 300 మంది పాల్గొనగా ఘనంగా యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగా గురూజీ శ్రీ మధుసూదన్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని యోగ విశిష్టతలను ఉపయోగాలు తెలుపుతూ పాల్గొన వారి చేత పలు రకాల ఆసనాలు వేయించి, ప్రాణాయామము, ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా యోగా గురువులు మాట్లాడుతూ యోగా కేవలం శరీరానికి సంబంధించినది కాదని మనసుకు సంబంధించినది అని మన యొక్క మానసిక వత్తిడుల కారణంగానే మనిషికి రకరకాల జబ్బులు వస్తున్నాయని జబ్బులు ఉన్నాయని శరీరానికి చేసే చికిత్స తాతకలికమైనది మాత్రమే నాని మన మనసును శుద్ధి చేస్తే జబ్బులు పూర్తిగా నశిస్తాయని అది కేవలం యోగా ద్వారానే సాధ్యమని మన యొక్క ఆహారపు అలవాట్లు మన ఆలోచన విధానము మార్చుకుంటేనే జబ్బులు దరిదాపులకు చేరవని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు స్థానిక మునిసిపల్ కమీషనర్ సైదయ్యా, గుండ్రాతి వామన్ గౌడ్, బీసం చెన్నకేషవ రెడ్డి, సంధ్య రవీంధర్ రెడ్డి, కొమ్ము భరత్ భూషణ్, మురళీధర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు రామ కృష్ణారెడ్డి, పలుస శేఖర్ గౌడ్, దేవన్న, స్టార్ ఆంజనేయులు, భీమ కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, కిషన్ నాయక్, హిమ బిందు, కొండ స్వప్న తదితరులు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. యోగ దినోత్సవంలో పాల్గొన్నవారికి గుబ్బ బాలస్వామి, సురేష్, భీమ ప్రభాకర్, భీమ రవి కుమార్ గార్లు ఆరోగ్యకరమైన అమృతాహారం ఏర్పాటు చేశారు.

# ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం.



**పదర. మేజర్ న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో శనివారం నాడు ప్రపంచ యోగా దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా రాయల గండి లోని కేజీబీవీ లో విద్యార్థులు యోగా చేసి యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. యోగా చేయడం వల్ల వచ్చే ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పదర ఎంపీడీవో వెంకటయ్య. స్పెషలాఫీసర్ ఎన్ ఉమాదేవి. పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి : న్యాయమూర్తులు శ్రీదేవి, కావ్య



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి అని కల్వకుర్తి కోర్టు న్యాయమూర్తులు ఏ, శ్రీదేవి, కావ్య అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి కోర్టు ఆవరణలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా న్యాయమూర్తులు యోగ డే లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం న్యాయమూర్తులు మాట్లాడుతూ అన్ని వయసుల వారికి యోగా ఎంతో అవసరమని న్యాయమూర్తులు పేర్కొన్నారు, ప్రతి మనిషి శారీరకంగా, మానసికంగా, దృఢంగా ఉండాలంటే ప్రతి రోజు యోగా చేయడం ఎంతో అవసరమన్నారు. యోగ ప్రాధాన్యత గుర్తించి ప్రపంచంలోని చాలా దేశాలు యోగాను అనుసరిస్తున్నారని అన్నారు. యోగా గురువు ఆంజనేయులు ఆధ్వర్యంలో వినూత్నమైన యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీలు వెంకటరెడ్డి, లక్ష్మణ్ రాజ్ న్యాయవాదులు బృంగి అమరేందర్, భాస్కర్ రెడ్డి, జమీల్ అహ్మద్, జయంత్ కుమార్, శివకుమార్, శ్రీను, సివిల్ కోర్ట్ సూపరిడెంట్ ఆనంద్, సిబ్బంది చంద్రశేఖర్, స్వరూప, అనిల్ ,శ్రీలత ,డి శ్రీలత ,పి శ్రీలత జూనియర్ కోర్ట్ సివిల్ సూపరిండెంట్ సత్యం, సిబ్బంది పార్వతమ్మ ,స్వామి, రాజేంద్రప్రసాద్, దినేష్ ,శంకర్ పారిజాత, దేవి ,మౌనిక, మాధవి తదితరులు ఉన్నారు.

## విశ్వహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే



**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో శనివారం విద్యార్థులతో యోగా డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాసనాలు, ప్రాణాయామాల యొక్క ప్రత్యేక ఆరోగ్య సంబంధిత ప్రయోజనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ నర్సింహులు,అధ్యాపకులు గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, మాధురి, హనుమంతు, రామాంజనేయులు గౌడ్,కే వెంకటేష్, గోవిందు, తిమ్మప్ప, రంగస్వామి, రెడ్డప్ప, తిరుమలేష్ పాల్గొన్నారు.

# యోగాతో శరీర ఆరోగ్యం సిద్ధిస్తుంది ఎంపీడీవో బ్రహ్మాచారి



**వంగూరు మేజర్ న్యూస్ :** యోగాతో శరీర ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎంపీడీవో బ్రహ్మాచారి అన్నారు. మండలంలోని ఉమ్మాపూర్ గ్రామంలో శనివారం అమృత సరోవరం చెరువు దగ్గర అంతర్జాతీయ యోగ దినోత్సవమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ శరీరము మనసు ఆత్మను అనుసంధానించడమే యోగా అన్నారు. కలుషితమైన ఆహారము కుటుంబ కలహాలు వృత్తిరీత్యా టెన్షన్స్ వలన మనిషి జీవితం కల్లోలంగా మారుతుందన్నారు. వీటి నుండి రక్షించుకోవడానికి మందులు వాడి అనారోగ్యం పాలు కాకుండా యోగాసనాలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దినచర్యగా అలవర్చుకోవాలన్నారు. యోగా వల్ల మనిషి యొక్క ఆరోగ్య స్థాయి పెరగడంతో పాటు రోగాల బారిన పడకుండా ముందస్తు మెడిసిన్ గా పనిచేస్తుందని తెలిపారు. అమృత్ సరోవర్ దగ్గరకు వచ్చిన కూలీలచే యోగాసనాలు చేయించి వడదెబ్బకు గురికాకుండా యోగాసనా ముద్రలను నేర్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వర్లు ఏపీవో శివశంకర్ గౌడ్ ఏపీఎం శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ ఈజీఎస్ సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో యోగాసనాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని హెచ్ఎం విజయ ఆధ్వర్యంలో యోగాసనాలు ప్రాణాయామం ధ్యానం విద్యార్థులచే చేయించారు ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ యోగా చేయడం వల్ల జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెరిగి చదివిన విషయాలు గుర్తు ఉంటాయని ప్రతిరోజు యోగ దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో టీచర్లు చెన్న పద్మ రమాదేవి వీరమని సునీత ప్రవీణ లక్ష్మీ మహేశ్వరి ఉన్నారు

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ధరూర్ మేజర్ న్యూస్ :** రేవులపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేవులపల్లిలో ఘనంగా యోగా డేను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యోగ చేయడం వల్ల కలిగే లాభాలను గురించి సీనియర్ ఉపాధ్యాయులైన మల్లప్ప సార్ వివరించడం జరిగింది. విద్యార్థులు అందరిచేత ఆసనాలు వేయించి, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు యోగ చేయాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి సార్ మరియు ఉపాధ్యాయ మిత్రులందరు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను మండలంలోని అన్ని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓబులోనిపల్లి గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గ్రామ కార్యదర్శి వసంత్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు యోగ ఆసనాలను చేయించారు. పచ్చని ప్రకృతి ఆవరణలో యోగాను ప్రశాంతవంతంగా గ్రామస్తులకు అవగాహన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ సురేష్, టెక్నికల్ అసిస్టెంట్ మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# యోగాతో శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుంది



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** మన ఆరోగ్య పరిరక్షణకు మన పూర్వీకులు పురాతన కాలంలో నే మనకు పలు మార్గదర్శకాలు సూచించారని, అందులో యోగ, ప్రకృతి వైద్యం, ఆయుర్వేదము,వంటివి ఎంతో శ్రేష్టమని జిల్లా యునాని వైద్యాధికారి డాక్టర్ షాబాజ్ మాలిక్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని శనివారం జిల్లకేంద్రం లోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి, జిల్లా కోర్టు ఆవరణ లో వివిధ పాఠ శాలల్లో యోగాడే ఉత్సవాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యోగను ప్రతి ఒక్కరూ దినచర్యగా అలవరుచు కావాలని, యోగ వల్ల మనిషియొక్క ఆరోగ్యస్థాయి పెరగడం తో పాటు రోగాల బారిన పడకుండా ముందస్తుగా మెడిసిన్ వలె పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు రవీందర్, ఫార్మాసిస్ట్ మురళి కృష్ణ, హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి, నర్సింగ్ అధికారులు రాజు, సరస్వతి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం : భోగం బాలయ్య విశ్రాంతి ఉద్యోగి

**ధన్వాడ మేజర్ న్యూస్ :** నిత్యజీవితంలో యోగ తప్పనిసరిగా అలవర్చుకోవాలి. పరుగుల జీవితంలో మనిషి ఎన్నో సవాలను ఎదుర్కొంటున్నారు. యోగ చేయడం వలన రోజంతా ఉల్లాసం గా, ఆరోగ్యంగా ఎలాంటి రోగాలు దరిచేరవాని భోగం బాలప్ప తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5 గంటల నుండి 7.30 నిమిషాల వరకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నందు క్రమం తప్పకుండా యోగా చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకులు ఏరువా శ్రీహరి, కెంచే జయప్రకాష్, సుంకు ఉమేష్, ద్యావరీ మల్లేష్ గౌడ్, నీరటి నారాయణ, జడల బాలరాజ్, బాలకృష్ణయ్య గౌడ్, జట్రం గోవర్ధన్ గౌడ్, కుర్వ మల్లప్ప, పంది రామచంద్రయ్య, కందూరి శ్రీనివాస్ రెడ్డి, డి సాయిబాబా, వై కిష్టయ్య, మాకం సురేందర్,నీరటి బాలచంద్రి, రాజు సాగర్,నీరటి రాంచంద్రి, సుభాష్, బోయ రాము తదితరులు పాల్గొన్నారు.



## యోగా జీవితంలో భాగం కావాలి -హెచ్ఎం ఢీ.శేఖర్



**కృష్ణ మేజర్ న్యూస్ :** యోగా ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ అన్నారు. శనివారం యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల అధ్వర్యంలో యోగా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ యోగాసనాల వల్ల ఏకాగ్రత, శారీరక, మానసిక, దృఢత్వంతో పాటు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. యోగా ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతకుముందు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ,ఉపాధ్యాయు బృందం తో ఉదయం 6:30 నుంచి 7:45 గంటలకు యోగాసనాలు, వ్యాయామం, ధ్యానం సాధన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజు, మాజీ ఎంపిటిసి బాలరాజ్, వాలంటరీలు శివ లీల, శిరీష, సర్వీస్ పర్సన్ సోఫీ, శివమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మద్దూర్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి యోగ ఆసనాలు, ప్రాణాయామాలు మరియు ధ్యానము కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యారాలు స్వాతి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా అవుతారని పేర్కొన్నారు. ప్రపంచానికి భారతదేశ యోగాను బహుమతిగా అందించిందని ప్రతిరోజు యోగా చేయడం వల్ల విద్యార్థులు జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నవ్య, ఉదయ్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**మక్తల్ మేజర్ న్యూస్ :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తెలిపారు. మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగాను నిత్యజీవితంలో బాగము గా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిశ్చంద్ర , తిరుపతి, బాలరాజ్, లక్ష్మి కాంత్ రెడ్డి, రమేష్ గౌడ్, సులోచన, రాజేశ్వరి, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే మానసిక ప్రశాంతత
## యోగ గురువు వార్త వెంకటయ్యలి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శ్రీలక్ష్మినర్సింహా స్వామి దేవాలయ ప్రాంగణంలో బీజేపీ ఉమ్మడి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ దినోత్సవానికి ముఖ్య అతిథిగా యోగ గురువు వార్త వేంకటయ్య పాల్గొని ఆసనాలు వేయించి, ప్రాణాయామ%శీ% వేయించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి యోగాను పరిచయం చేసి ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడుతున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదములు తెలిపారు. .ప్రతి ఒక్కరు రోజు ఒక గంటలకు యోగ చేయాలనీ యోగ ద్వారా మానసిక, శరీరక ప్రశాంతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు,మాజీ అధ్యక్షులు జయానంద్ రెడ్డి, శ్రీనివాసులు, జెగ్గిలి ఊసేనప్ప, ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ,ఉపాధ్యక్షులు రాంగోపాల్ సీనియర్ నాయకులు కృష్ణయ్య, డీకే కిష్టప్ప, నారాయణ బట్, సుధాకర్ రెడ్డి,బీజేవైఎం నాయకులు భరత్ కుమార్, సుమంత్, బూత్ అధ్యక్షులు సీను తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



**కృష్ణ మేజర్ న్యూస్ :** బీజేపీ ఉమ్మడి మండల శాఖ ఆధ్వర్యంలో మాగనూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో యోగ దినోత్సవ సందర్భంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకు ముఖ్య అతిథిగా యోగ గురువు వార్త వేంకటయ్య అధ్యక్షతన యోగా ఆసనాలు, ధాన్యం,పలు సాధనాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి రోజు ఒక గంటను యోగకు కేటాయించి సాధన చేయాలని యోగ ద్వారా మానసిక, శరీరక ప్రశాంతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రపంచానికి యోగాను పరిచయం చేసి యోగాతో ఆరోగ్యం పదిలమని దిశా నిర్దేశం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం యోగా గురువును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ,ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనకరాజు, మాజీ అధ్యక్షులు, శ్రీనివాసులు,జయానంద్ రెడ్డి, జెగ్గిలి ఊసేనప్ప, ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు రాంగోపాల్, సీనియర్ నాయకులు కృష్ణయ్య, డీకే కిష్టప్ప, నారాయణ బట్, సుధాకర్ రెడ్డి,బీజేవైఎం నాయకులు భరత్ కుమార్, సుమంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం అందరు యోగా చేయాలి
## జిల్లా జడ్జి శ్రీనివాస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** యోగాతో ఆయుషు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారనీ జిల్లా న్యాయ సేవా అధికార ప్రధాన న్యాయమూర్తి బోయశ్రీనివాస్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన యోగ కార్యక్ర మంలో సీనియర్ సివిల్ జడ్జ్ వింధ్య నాయక్‌తో కలిసి జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ యోగా అంటే ఏమిటి? యోగాఅనేది 5000 సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్నజ్ఞానము యొక్క అంతర్భాగమనీ అన్నారు. అనంతరం యోగ ఆసనాలలో ప్రతిభ కనబరిచిన యోగ మాస్టర్ అశోక్‌ని శాలువాతో సత్కరించి సర్టిఫికెట్లను అందించారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ న్యాయవాది నాగురావు నామాజీ,న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం
## కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్



**కృష్ణ మేజర్ న్యూస్ :** నిత్యం యోగ సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా శనివారం మండలంలోని శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధరకాల యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే యోగాను అలవర్చుకొని ప్రతి రోజు అభ్యసించాలన్నారు. యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంతతా, దృఢత్వంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుదలకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి యోగా అవసరం
### బోయపల్లితో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరికి యోగా సాధన అవసరమని పోయేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ.కవిత అన్నారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బోయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యోగ డేనే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యోగ గురువు రిటైర్డ్ ఉపాధ్యాయుడు మాధవాచారి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా తో ఒత్తిడి దూరం
## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆరోగ్యానికి అమృత వర్షిని యోగాతో ఒత్తిడిని జయించవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీ.పాపిరెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు యోగ అలవర్చుకోవాలని సూచించారు. 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.న్యాయమూర్తులు కే కళ్యాణ్, వి ఈశ్వరయ్య, జి రాధిక,ఆర్ శ్రీదేవి,వి శారదా దేవి, టి రాజరాజేశ్వరి, మమతారెడ్డి,మమ్మద్ మునవర్ హుస్సేన్,ఏ రవిశంకర్, కే భావనలతోపాటు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అనంతరెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు,కోశాధికారి వెంకట్రావు,కార్యవర్గ సభ్యులు కొప్పుల శ్రీనివాస్, సామ్యూల్ రాఘవేందర్, కృష్ణ పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఎస్పీ డీ.జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండగలమని ఎస్పీ. డి.జానకి అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటుచేసిన 250 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో యోగా, మెడిటేషన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రొఫెసర్ డాక్టర్.నారాయణ పోలీసు అధికారులు, సిబ్బందికి యోగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప సంపదలలో యోగా అన్నారు.శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి దోహదపడే యోగ పద్ధతులు పూర్వీకులు అందించిన అరుదైన వరం అని,యోగా ద్వారా మనలో శాంతి, సమతుల్యత, కేంద్రీకరణ,శారీరక ధృఢత్వం మెరుగవుతుందన్నారు. రోజువారీ జీవితంలో కొంత సమయం యోగాకు కేటాయిస్తే, అది వ్యక్తిగతంగా ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుందని, సమాజం మొత్తం శాంతియుతంగా, సుస్థిరంగా ఉండేలా చేస్తుందని తెలిపారు. శారీరకంగ మానసికంగా ఎంతో ఒత్తిడి కి పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణ కోసం యోగా సంప్రదాయ సాధనలను అలవర్చుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి సురేష్ కుమార్, డి.సి.ఆర్.బి డి.ఎస్.పి రమణారెడ్డి, డిటిసి డిఎస్పి గిరిబాబు, ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మాగ్దమ్ అలీ, ఆర్ ఐ లు కృష్ణయ్య, నగేష్, రవి, సబ్ ఇన్స్పెక్టర్లు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** 11వ,అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, మండల కేంద్రంలో,మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఉదయం 7గంటలకు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ రైస్మిల్ ప్రాంగణంలో,బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో,యోగా గురువులు వెంకటేశ్వరప్ప యోగ సాధన చేయించారు.ముఖ్యఅతిథిగా మండల ఎస్సై విక్రమ్ హాజరై యోగ విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు రుద్రారం మధుసూదన్ రెడ్డి,యాదయ్య గౌడ్,గణేష్ చారి,పాల్గొనగా.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో ఎంపీ ఓ భద్రూ నాయక్,ఏపీవో జ్యోతి,ఎపిఎం జీవరత్నం,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.మండల కేంద్రంలోని ఎంఆర్సి ప్రాంగణంలో ఎంఈఓ నాగ్యా నాయక్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం:
### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** నిత్య జీవితం లో ఒత్తిడులను అధిగమించి యోగా వలన సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. 11 వ ,అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం పిల్లల మర్రిలో ఆయుష్ శాఖ యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ చంద్ర శేఖర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కె.కృష్ణ,డి.ఫ్ ఓ సత్యనారాయణ, మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి (డీడబ్ల్యుఓ) జరీనా, డి.పి.ఓ పార్థ సారథి,డి.అర్.డి. ఓ నర్సింహులు, ఎల్.డి.ఎం.భాస్కర్ ,పరిశ్రమల శాఖ జి.ఎం.ప్రతాప్, డి.ఈ ఈ ప్రవీణ్, మైన్స్ శాఖ సహాయ సంచాలకులు సంజయ్,డి.ఎస్. ఓ జి.శ్రీనివాస్, టూరిజం అధికారి శ్రీనివాస్, ఆయుష్ శాఖ అధికారులు, పలు ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు విద్యార్థులు, విద్యార్థినులు సిబ్బంది, స్థానిక పౌరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌లో ఎనిమిదవ బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అటానమస్ కళాశాల ప్రాంగణంలో 8వ బెటాలియన్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడేట్స్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ,స్పోర్ట్స్ విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని "ఒక భూమికి యోగ, ఒక ఆరోగ్యం" 2025 యోగా ఇతివృత్తాన్ని ప్రచారం చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్న యోగా గురువు కె రవికుమార్ యోగాసనాలు, సూర్య నమస్కారాలను ఒక గంట పాటు సాధన చేయిస్తూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. వ్యాసరచన, వక్తుత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జిల్లాలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఎం వి ఎస్ జి డి సి, పాలిటెక్నిక్ కళాశాల, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలు, జెపి ఎన్ సి, ల ఎన్సిసి క్యాడేట్ల తో పాటు వైస్ ప్రిన్సిపాల్ పద్మ అనురాధ, సి.హెచ్. రవళి, డాక్టర్ లక్ష్మీ నరసింహారావు, డాక్టర్ హరిబాబు, శ్రీనివాసులు, శ్రీ వాణి, ఇమ్మానియేల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పలు మండలాల్లో విద్యుత్ అంతరాయం - ఏడిఈ జగన్మోహన్



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని 132 కెవి సబ్ స్టేషన్ లో నేడు మరమత్తుల కారణంగా ఉదయం 7.30 నుండి ఉదయం 9.30 వరకు మక్తల్, మాగనూరు, కృష్ణ, ఉట్కూర్ మండలాల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదు. అని మక్తల్ ఏడిఈ జగన్మోహన్ తెలిపారు. ఇట్టి విషయంలో విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించాలని ఏడిఈ జగన్మోహన్ కోరారు.

## ఎమ్మెల్యేకు మాస్ లైన్ పార్టీ వినతి పత్రం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** అప్పిరెడ్డిపల్లి గ్రామనికి ఎస్సి రిజర్వేషన్ సర్పంచ్‌గా ప్రకటించాలనీ, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ప్రశాంత్ మాట్లాడుతు ఎస్సి కుల గ్రామ ప్రజలము ఎస్సివాడ ప్రజలు 400 కు పైగా నే ఉన్నారు. స్వాతంత్రము వచ్చినప్పటి నుండి, అప్పిరెడ్డిపల్లి గ్రామనికి ఎస్సి సర్పంచ్ గా రాలేదు కావున గ్రామానికి స్థానిక ఎన్నికలో ఎస్సి రిజర్వ్ చేయాలన్నారు కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ గ్రామ నాయకులు గణేష్ , వడ్డే , రాములు,పి. అశోక్ , వెంకట్ రాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వల్ల ఎన్నో అనర్థాలు-ఎస్ఐ విక్రమ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మాదకద్రవ్యాల ఉపయోగించడం వలన ఎన్నో అనర్థాలు ఉంటాయని ఎస్ఐ విక్రమ్ పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వలన కలిగే నష్టాలు చాలా ఎక్కువని,వీటిని ఉపయోగించే వారి శారీరక,మానసిక ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది.సమాజంలో నేరాలు పెరగడానికి కారణమవుతుందని,యువత వీటన్నిటికీ దూరం ఉండాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, సురేష్ బాబు,కానిస్టేబుల్స్ లోకేష్ సాగర్,శెట్టి నాయక్,మధు,అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## కర్ణాటక మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఎన్ బోసు రాజ్ 79 వ జన్మదిన సందర్భంగా ఆయన చైతన్య సాగర్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా శనివారం రాయచూర్ జిల్లాలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ కర్ణాటక మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రవి బోసు రాజ్,రాయిచూర్ ఎంపీ కుమార్ నాయక్ ను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్, శంకర్ రెడ్డి, సంతోష్ పాటిల్ పాల్గొన్నారు.

# ఇల్లు కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయం

### - వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండంలోని సిరసనగండ్ల పంచాయతీలోని అయోధ్యనగర్ (గుట్ట)లో కూలి పనులు చేసుకొని ఇళ్లు నిర్మించుకొని జీవనం గడుపుతున్న 33 ఇళ్లను హైకోర్టు ఆదేశాల మేరకు దేవదాయశాఖ అధికారులు పోలీసు బలగాలతో బలవంతంగా జెసిబి బుల్డోజర్లతో నేలమట్టం చేయడంతో వారు రోడ్డుపాలు అయ్యారని వారికి ప్రభుత్వం తక్షణమే పునరావాసం కల్పించి ఆదుకోవాలని వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి భాస్కరరావు అన్నారు. విషయం తెలుసుకొన్న ఆయన శనివారం అయోధ్యనగర్ వెళ్లి అక్రమంగా నేలమట్టం చేసిన ఇళ్లను పరిశీలించి బాధితులను ఓదార్చారు. బాధితులకు సమయం ఇవ్వకుండా ఇళ్లను కూల్చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. బాధితులు కుటుంబ సభ్యులతో కలిసి చెట్ల కింద తల దాచుకుంటున్నారని కన్నీటి పర్వం అయ్యారు. బాధితులకు అండగా ఉంటానని హామి ఇచ్చారు. బాధితులకు ఒక్కొక్కరికి రూ. 10 వేలతో పాటు, 25 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో సింగిల్విండో డైరక్టర్ రమేష్ మాజీ సర్పంచులు యాతం శ్రీనివాసులు, యాతం శారద, సాయికుమార్, వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, మాడ్గుల మాజీ జడ్పీటీసీ రవికుమార్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎదిరి రవీందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు, తన్నీరు రామకృష్ణ, చింతపల్లి చండీశ్వర్ గౌడ్, కేశ మౌని మధు గౌడ్, సీరాజ్, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కూల్చి వేతకు గురైన ఇళ్ల బాధితులకు న్యాయం చేస్తాం

### - అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిరసనగండ్ల పంచాయతీలోని అయోధ్యనగర్ (గుట్ట)లో సీతారామచంద్ర స్వామి ఆలయ భూముల్లో కూల్చివేతకు గురైన ఇళ్ల బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోనే అపర భద్రాదిగా పేరుగాంచిన సిరసనగండ్ల దేవాలయ అభివృద్ధి చేపట్టాలనే ఉదేశంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు అధికారులు ఇళ్లను కూల్చి వేశారని అన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో రాజకీయాలకు అతీతంగా బాధితులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకుంటామని అన్నారు. బాధితులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ప్రశాంత్ నాయక్, రూప్సింగ్, చల్మారెడ్డి, ఆండాలమ్మ, ఇట్టెం మోహన్ రెడ్డి, బొజ్జమ్మత్, ఇళ్లు కూడా ఉన్నాయని అన్నారు. కక్ష పూరితంగానే ఇళ్లను కూల్చివేశారని కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తగదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్యయాదవ్, కళ్లు సురేందర్రెడ్డి, మాధవరెడ్డి, జెసిబి వెంకటయ్య, గోరేటి శివ, కుకుడాల శ్రీనివాసులు, చింతపల్లి ప్రసాద్, రామకృష్ణ, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం.




**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.రాజేంద్రప్రసాద్ యాదవ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా సంబరాలు తొమ్మిది రోజులు తొమ్మిది వేల కోట్లు ప్రతి ఎకరా సాగు భూమికి రైతు భరోసా ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం కాబట్టి రైతంగానికి అనుగుణంగా అన్ని విధాలుగా పరికరాలు ఇవ్వబోతున్న కాంగ్రెస్ పార్టీ కాబట్టి ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం 7 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగింది. మరో రూ. 905.89 కోట్ల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని, ఇప్పటివరకు 65.12 లక్షల మంది రైతులకు రైతు భరోసాలి రావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రి,మండల ఉపాధ్యక్షులు విష్ణు ముదిరాజ్,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు పసుల రాములు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ వనపర్తి జిల్లా కన్వీనర్ ఎస్ పురుషోత్తం యాదవ్, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం - ఏఎన్ఎం అలివేల



**తెల్కపల్లి మేజ న్యూస్ :** వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎన్ఎం అలివేల, హెల్త్ అసిస్టెంట్ సందీప్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో ఎలాంటి జాగ్రత్తలు లేకుండా తయారు చేసే ఆహార పదార్థాలు తినకూడదని, తరచూ చేతులను శుభ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇంటి చుట్టుపక్కల నీళ్లు నిలవకుండా చూసుకోవాలని, పాత కుండలు, కొబ్బరిబోండాలు, పాత ప్లాస్టిక్ బిందెలు, బకెట్లలో నీళ్లు చేరి దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని వాటిలో నీళ్లు నిలవకుండా చూసుకోవాలని, గోలెంలు, హౌజులు తరచూ శుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక శివాలయం ఎదుట నిలిచిన నీటిలో దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అలివేలతోపాటు హెల్త్ అసిస్టెంట్ సందీప్ రెడ్డి, ఆశా కార్యకర్తలు భారతమ్మ, ఎ.పుష్ప, జి.పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## సహకారాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎంఈఓ సి. శ్రీనివాస్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి సి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలోని ఎంపియుపిఎస్ పాఠశాల విద్యార్థులకు విద్యా స్వేచ్ఛ హక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15వేల రూపాయల విలువైన విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మెన్ వాసుదేవ రావు మాట్లాడుతూ అన్ని దానాలలో కంటే విద్యా దానం గొప్పది అని , ఆ ఉద్దేశం తో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యాల కల్పన కోసం మా సంస్థ సహాయం చేస్తుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరం లో తెలకపల్లి మండలంలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం కెరియర్ %ಡ% గైడెన్స్ కోసం కార్య క్రమాలు రూపొందిస్తాం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ అధ్యక్షులు చలమారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రజిత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ వెంకటేష్, పాఠశాల ఉపాధ్యాయులు ఉమాభాయ్, శ్రీలత , అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
22 జూన్ 2025

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం అమరచింత మండల పరిధిలోని తూక్య నాయక్ తండా ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేజీ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరు చేయడం ద్వారా మానసిక, శారీరిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగ విశిష్టతను గూర్చి విద్యార్థులకు ఆయన వివరించారు.అలాగే అమరచింత మున్సిపాలిటీ లోని సరస్వతి శిశు మందిర్ ఆవరణలో ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా యోగా గురువు లచ్చన్న గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగాలో 50 మంది దాకా పాల్గొన్నారనీ నిర్వాహకులు తెలిపారు. ఇక ఈ కార్యక్రమంలో మేరువరాజు, క్యామ భాస్కర్, సత్యనారాయణ, రామలింగం, దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి, విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం

### ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో ,కస్తూర్బా గాంధీ, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో మైదానంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగ ఆసనాలను వేశారు ప్రతిరోజు యోగ చేయడం వల్ల మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని బిజెపి నాయకులు నంబి రాజు, కురువ రమేష్, దశరథ్ లు అన్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ యోగ ను ప్రపంచానికి పరిచయం చేసి నేడు ప్రపంచ దేశాలలో యోగ ను ఆచరించేలా చేశారన్నారు.ప్రపంచంలోని అన్ని దేశాలలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు యోగాను ఆచరిస్తున్నారంటే అది మోది ఘనతే అన్నారు.అనంతరం చిన్నారులతో కలిసి యోగాసనాలను చేశారు.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో, ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల మైదానంలో యోగాసనాలు వేశారు .తనువు, ఆత్మ, మనసును ఏకం చేసే సాధనే యోగాని అలాంటి యోగాను ప్రతి ఒక్కరూ రోజు ఉదయాన్నే ఆచరించి మానసిక ఒత్తిడిని దూరం చేసుకుని ఆరోగ్యవంతులుగా జీవించాలని ఎంఈఓ మురళి కృష్ణ అన్నారు.

## యోగ ఆరోగ్య ప్రదాయిని. : ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. వీరన్న.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** యోగ ద్వారా సాధన చేయడంతో మనస్సును ప్రశాంతత పొంది మానసిక దృఢత్వానికి దోహదపడుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి. వీరన్న గౌడ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులచే వివిధ రకాల యోగా ఆసనాలను వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా యొక్క ఆవశ్యకతను , వివిధ ఆసనాల యొక్క ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేశారు. యోగా అనేది శారీరక ,మానసిక దృఢత్వానికి ఉపయోగపడుతుందని, యోగ ఆరోగ్య ప్రదాయిని అని,వివిధ రకాల జబ్బులను యోగా ద్వారా నయం చేసుకోవచ్చని తెలిపారు. యోగా అంటే మీ శరీరంలో, మనస్సులో మరియు ఆత్మలో యోగా అనేది స్వీయ ప్రయాణమని,యోగా సాధన చేయడం ద్వారా, మీ మనస్సును ప్రశాంతపరుస్తారని అన్నారు.యోగా మీ శక్తిని, అస్థిత్వాన్ని పెంచడానికి ఒక సాధనమని,మీరు భ్రమల నుండి వాస్తవానికి మారవచ్చని,ప్రతి రోజు యోగా సాధన చేయడం ద్వారా, మీరు ఆరోగ్యంగా ఉండటానికి వీలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజ్వారంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం యోగా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణకుమారి ఉపాధ్యాయురాలు విద్యార్థులచే వివిధ యోగ సనాల వేయించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ మాట్లాడుతూ యోగా వల్ల విద్యార్థుల కు ఏకాగ్రత పెరుగుతుంది, మానసిక ఉల్లాసం, శరీర వ్యాధులు తగ్గుతాయని పేర్కొన్నారు. 10 యోగాసనాలు రకాలు, సూర్య నమస్కారములు, వజ్రాసనం, వృక్షాసనం, మండూక ఆసనం, ప్రాణాయామం, మార్జాలాసనం, గోముకాసనం బద్దకోణాసనం, సేతుబంధాసనం,బుజంగాసనం, విద్యార్థుల చేవివిధ యోగసనులను వేయించడము జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విజయభాస్కర్, ప్రతాప్ రెడ్డి,కృష్ణయ్య, శివప్రసాద్,సతీష్ చంద్ర, ప్రసన్న కుమార్ గణేష్, కృష్ణకుమారి,రత్నమాల పాల్గొనడం జరిగింది.

## మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి ఆత్మశక్తిల కలయికనే యోగ:

### బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వనపర్తి గ్రామీణ మండలం చిమనగుంటపల్లి గ్రామంలో బిజెపి మరియు వివేకానంద యూత్ సంయుక్తంగా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో యోగ గురువులు కటకం వెంకటేష్ శ్రీనివాసులు చే యోగా సాధనాలు అభ్యాసన చేయించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ఒకప్పుడు భారతదేశం సంస్కృతి సాంప్రదాయాలు విలువలు గొప్పదనం జీవన విధానం ప్రపంచానికి ఆదర్శంగా ఉండేవని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత సర్వేజనా సుఖినోభవంతు ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యాన్ని మించింది ఏదీ లేదని మనిషికి తృప్తి కావాలి మనిషికి శాంతి కావాలని సందేశాన్ని మరొకమారు ప్రపంచానికి తెలియజేయాలని, ఒత్తిడిని అనారోగ్యాలను దూరం చేసుకుని శాంతికా జీవించాలని ప్రధాని నరేంద్ర మోడీ యోగ దినోత్సవ సందేశం అని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో యోగా గురువులు కటకం వెంకటేష్ శ్రీనివాసులు మరియు కోట్ల వెంకట్ రెడ్డికు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. యోగా దినోత్సవం లో బిజెపి జిల్లా అధ్యక్షులు డినారాయణ యోగ దినోత్సవ యోగ డే జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మండల అధ్యక్షులు సంద వెంకటేశ్ ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ ఉపాధ్యాయులు గోపాల్, జగదీశ్వర్ రెడ్డి, కల్పన, అనసూయ, సుభాషిని నాయకులు డి.సత్యనారాయణ రావు, వాకిటి నీలేందర్,ఎం కుమార్, ఎం మధుసూదన్ రెడ్డి, కందూరు చిన్నయ్య, కే.జైపాల్ రెడ్డి, జి.బాలరాజు, కావాలికర్ణుడు, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారతదేశము- వీసీ జి ఎన్ శ్రీనివాస్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శనివారం పాలమూరు యూనివర్సిటీలో లైబ్రరీ పరిసర ప్రాంతాలలో ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుక నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య జీవి శ్రీనివాస్ గారి హాజరై ప్రసంగిస్తూ ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది. భారతదేశమని, శరీరాన్ని మనసును ఏకం చేసే అద్భుత సాధనం యోగా అని యోగా మరియు మెడిటేషన్ ద్వారా




శరీరంలో ప్రతి కణం ఉత్తేజమవుతుందని, తద్వారా రక్తప్రసరణ అన్ని భాగాలకు జరిగి మానవులు ఆరోగ్యంగా ఉంటారని, రోజువారి కార్యక్రమాలలో బిజీ జీవితాన్ని గడుపుతున్న వారికి యోగా మెడిటేషన్ ద్వారా ఉపశమనం లభిస్తుందని, నిచ్వాస ఉచ్వాస నిచ్వాస క్రమబద్ధతిలో ఉండాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ డాక్టర్ చంద్ర కిరణ్ మాట్లాడుతూ ,192 దేశాలు ఏకగ్రీవంగా జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ఆమోదించాయని గుర్తు చేశారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు ,పరీక్షల నియంత్రణ అధికారి మరియు కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ ,ప్రిన్సిపాల్స్ డాక్టర్ రవికాంత్ , డాక్టర్ కర్ణాకర్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ అజయ్ కుమార్ డాక్టర్ గాలన్న ,డాక్టర్ ఈశ్వర్ కుమార్, డాక్టర్ చిన్నా దేవి ,డాక్టర్ శివకుమార్ సింగ్ ,డాక్టర్ జ్ఞానేశ్వర్ , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం పదిలం హెచ్ ఎం నల్లే శివరాజ్



**కృష్ణ మేజర్ న్యూస్ :** ప్రతి రోజూ యోగ సాధనతో ఆరోగ్యం పదిలమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ అన్నారు. శనివారం మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఆనంతరం విద్యార్థులకు 11 రకాల యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ఆసనాలు, ధ్యానంతో మానసిక , శారీరక ఆరోగ్యం తో పాటు ఒత్తిడి ఆందోళన తగ్గి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. బాల్యం నుంచే యోగాను అలవర్చుకోని ప్రతి రోజు యోగా, ధ్యానం సాధనలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు అనిత,అశోక్, అమృత, మాధవి లత,స్విపర్ రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం







**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉప్పేర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గౌరీశంకర్ అధ్యక్షతన యోగ గురువులు డా.జ్ఞాని వైద్య ఆరోగ్యశాఖ ఉప్పేరు రాజేష్ దోత్రే ఎస్జిటి టీచర్ ప్రాథమికోన్నత పాఠశాల చింతరేవుల ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి నారాయణ రావు, ఎస్ ప్రతాప్ ,సంపత్ కుమార్, రాజ్యలక్ష్మి, రామకృష్ణ,జయరాజు, జగదీశ్వర చారి, సుధాకర్, స్వప్న, రాజేందర్ ,యువరాజు, శ్రీకాంత్ రెడ్డి, దివ్యభారతి,మల్లేశ్వరి, కవిత,గణేష్, ఉపాధ్యాయులు, ఎం. వెంకట రాములు ఫిజికల్ డైరెక్టర్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిగేలా చేశారు.రమణయ్య ఆఫీస్ సబార్డినేట్,బాబన్న, లక్ష్మన్న, ఖైసిన్ బేగం కార్యక్రమం నిర్వహణలో భాగం పంచుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో యోగా గురువుగా విచ్చేసిన జ్ఞాని,రాజేష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌరీశంకర్ మరియు ఉపాధ్యాయులు కలిసి శాలువాతో సత్కరించారు . విద్యార్థిని విద్యార్థులకు ఈ కార్యక్రమం చాలా స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## పిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్యను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేత రాగి వేణు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నందిమల్ల యాదయ్య ని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగి వేణు శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. కార్యకర్తలకు స్వీట్లు పంచడం జరిగింది రాష్ట్ర మైనార్టీ నాయకులు అక్తర్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు సమద్ వనపర్తి మండల అధ్యక్షులు నారాయణ చిన్నంబాయి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ అనీష్ ఈ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు రోహిత్ నల్లబోతుల మాజీ సర్పంచ్ సిరివాటి సురేష్ అబ్దుల్లా సందీప్ వినయ చారి గారు మన్యం యాదవ్ నాగార్జున ఎత్తం చరణ్ వెంకటేశ్వర రెడ్డి నందిమల్ల రాములు రాంజీ నాయక్ రాంబాబు ఇర్ఫాన్ తమ్మల శ్రీను ఏ మల్లేష్ మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించిన బీసీ కుల సంఘాల నాయకులు



**కొత్తకోట రూరల్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర కాంక్షను రగిలించిన ఉద్యమ జ్వాల ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా బిసి కులసంఘాల ఐక్య వేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఆ మహనీయుడికి నివాళులర్పించారు. స్వరాష్ట్రమే శ్వాస, ధ్యాసగా తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్ ఆశయాలను నేటి తరాలకు అందించడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు భాస్కర్, టిడిపి సీనియర్ నాయకులు కిషన్ నాయక్, వెంకటన్న గౌడ్, విశ్వబ్రాహ్మణుల సంఘం ప్రెసిడెంట్ సురేందర్ చారి, రమేష్ చారి, ప్రతాప్ చారి, బిజెపి నాయకులు బాలస్వామి, నరసింహ, వెంకటయ్య మేస్త్రి, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ జి తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడిచిత్త పై అవగాహన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీలోని డిఆర్సిసి సెంటర్‌లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం పై మహిళా సంఘం సభ్యులకు, హెల్పర్లకు శనివారం మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తడి పొడి చెత్త పై సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## తక్షణమే రైతులకు సాగునీరు అందించాలి

### - సంగంబండ రిజర్వాయర్ నింపి రైతులను కాపాడాలి

### - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి



**మాగనూరు మేజర్ న్యూస్ :** కృష్ణానది నీరు జూరాల జలాశయం నుండి నీటిని కిందికి వదులుతుంటే ప్రజా పాలనలో అధికార యంత్రం నిద్రపోతున్నాదా అని మండల పార్టీ అధ్యక్షుడు కేఎల్ఆర్ రెడ్డి ప్రశ్నించారు. చిట్టెం నర్సిరెడ్డి బ్యాలన్సింగ్ రిజర్వాయరుకు నీటిని వదలకుండా ప్రభుత్వం మరియు అధికారులు నిమ్మకు నీరేతినట్టు వ్యవహరిస్తావున్నారని వర్షాలు ముందుగానే పడ్డా కృష్ణమ్మకు వరదకూడా ముందుగానే వచ్చాయి. అయినా అధికారులకు మాత్రం నీరెత్తి రిజర్వాయర్ కు పోదామన్న ఆలోచన రాకపోవడం శోచనీయం. రైతులు మృగశిర కార్తె ముగిసినా,నారుమళ్ళు వేసుకుంటే రైతులకు సరియగు నీళ్ళు లేక రైతుల భాదలు అర్థం చేసుకోలేని పరిస్థితిలో ప్రజా ప్రభుత్వం ఉన్నది. ఇప్పటికైనా సంగంబండ జలాశ యానికి నీటిని వదలవలసిందిగా మండల %దీ=ా% పార్టీ అధ్యక్షులు కే ఎల్లారెడ్డి ప్రకటనలో తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమ నిప్పురవ్వ ప్రొఫెసర్ జయశంకర్ సార్

### - కెసిఆర్ ప్రారంభించిన మలిదశ ఉద్యమానికి ఊపిరీలు ఊదిన మహానేత - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ సార్ నిప్పురవ్వగా నిలిచారని మూడు తరాలకు తెలంగాణ ఉద్యమాన్ని అందించిన గొప్ప నాయకుడని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ సార్ విగ్రహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఒకనాటి విద్యార్థిగా ముల్కీ ఉద్యమములో 1969 ఉద్యమములో ఉద్యమపంతులుగా అనంతరం తెలంగాణ ఉద్యమ నిప్పురవ్వని ఆరిపోకుండా మూడు దశాబ్దాలపాటు రాష్ట అభిలాషను సజీవంగా ఉంచిన తెలంగాణ కర్మయోగి, నిస్వార్థ, నిడంబర, విశ్వమానవ తేజోమూర్తి, కె.సి.ఆర్ ప్రారంభించిన మలిదశ తెలంగాణ ఉద్యమానికి దశాబ్దంపైగా సైదాంతిక ఊపిరులూదిన తెలంగాణ జ్ఞాన శిఖరం ఆచార్య జయశంకర్ అని నిరంజన్ రెడ్డి గారు కొనియాడారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం. తిరుమల్, స్టార్.రహీమ్, సూర్యవంశం.గిరి.చిట్యాల.రాము,మండల పార్టీ అధ్యక్షులు బాలరాజు మాజీ జడ్పిటిసి భీమన్న,మాజీ ఎం.పి.పిలు,సంధ్య తిరుపతయ్య,సేనాపతి,శివరాం రెడ్డి మతీన్,శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు.పట్టణ కేంద్రంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటీనార్కటిక్ బ్యూరో వింగ్ వారి ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. జూన్ 26న యాంటీ డ్రగ్ దినోత్సవం పురస్కరించుకొని 26 వరకుమత్తు పదార్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు విద్యార్థులు, ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల యొక్క సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 8712671111 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, కొకెన్ లాంటి మత్తు పదార్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని ఎస్సై వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మక్తల్ పోలీసులు, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని ఆచార్య జయశంకర్ : ఖాదర్ పాషా



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖాదర్ పాష. యాదగిరి రమేష్ రాములు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని గ్రామ గ్రామాన వ్యాప్తి చేయడంతో పాటు దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఆవిర్భావ అనంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని ఆరోజే జయశంకర్ సూచించారని ఖాదర్ పాష పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాలను కొనసాగించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కె యాదగిరి ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ బండలయ్య జిల్లా నాయకులు.. డాక్టర్ రాములు యాదవ్.. ఉద్యమ జిల్లా నాయకులు. . జే.రమేష్ ఉద్యమ జిల్లా నాయకులు. రామస్వామి జిల్లా నాయకులు. కురుమూర్తి. శాంతారామ్ నాయక్ మండల నాయకులు. %వీస%. బలే మియా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కలపల్లిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తుర్కలపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగిందని నూతన కమిటీల కల్వకుర్తి ఇన్చార్జ్ పర్వపాకుల శేఖర్ శనివారం తెలిపారు. గ్రామ అధ్యక్షుడు వీరపాకుల వెంకటయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా పరుశురాములు మాదిగ, ప్రధాన కార్యదర్శి గా సురేష్ మాదిగ, కార్యదర్శి, ప్రచార కార్యదర్శి, సహాయ కార్యదర్శి, సంస్కృతిక కార్యవర్గ సభ్యులు, గౌరవ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శేఖర్ పేర్కొన్నారు, ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ జులై 7 న 31వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోబోతున్న సందర్భంగ సమాజంలోని అన్ని కులాల, వర్గాల ప్రజలను, మాదిగ దండోరా ఉద్యమానికి ఆహ్వానించి జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడి పుస్తకాల వ్యాపారం

### - తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐఈఓకుఏఐఎస్ఎఫ్ పిర్యాదు




**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను భారీగా ఆర్థికంగా మోసం చేస్తున్న దారుణ పరిస్థితి కొనసాగుతోంది. నిబంధనలు, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను లెక్కచేయకుండా ఫీజులు, బస్ ఛార్జీలు, ఇతర ఖర్చుల పేరుతో అమితంగా వసూలు చేస్తున్నారని ఏ ఐ ఎస్ ఎఫ్ రాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఇక పాఠ్యపుస్తకాల విషయంలో, ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి, ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలను తప్పనిసరిగా కొనాలనే ఒత్తిడి పెడుతున్నారు. మార్కెట్‌లో రూ.200కే దొరికే పుస్తకాన్ని రూ.600కి అమ్మే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు పాఠశాలలు తమకే అనుకూలంగా ముద్రించిన నోట్స్, వర్క్‌బుక్స్ పేరుతో కొన్ని వేల రూపాయల మేర డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విధమైన దోపిడిపై ప్రభుత్వం తక్షణంగా చర్యలు తీసుకోవాలి.విద్యార్థుల భవిష్యత్‌ను డబ్బు కోసం పణంగా పెట్టే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, రాజేష్, ధర్మేంద్ర, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థలం పరిశీలన



**కోయిల్‌కొండ మేజర్‌న్యూస్:** అంకీళ్ల గ్రామపంచాయతీలోని నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ నిర్మించడానికి స్థలం కాంగ్రెస్ నాయకులు,విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సంపత్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట ఇంచార్జ్ శివ కుమార్ రెడ్డి కృషి వల్ల సబ్ స్టేషన్ మంజూరు చేయడం వలన గ్రామపంచాయతీలో లో వోల్టేజ్ సమస్య లేకుండా ఉంటుందని ఆయన తెలిపారు. సబ్టేషన్ మంజూరు చేయించినందుకు ఆయన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపార రంగంలో స్వయం ఉపాధితో ఆర్థిక సాధికారత సాధించాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహిళలు వ్యాపారంగంలో ముందుకు వచ్చి స్వయం ఉపాధితో ఆర్థికంగా సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శనివారం ఉదయం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలో మెప్మా ద్వారా మీనాక్షి మహిళా సంఘం క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా మహిళా సాధికారత సాధించేందుకు మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగానే క్యాంటీన్ లు, పెట్రోల్ బంక్, సిమెంట్ ఇటుకల తయారీ, ఇతర వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నారు. మహిళా సంఘాల సభ్యులు ప్రణాళికతో ముందుకు వచ్చి వ్యాపార రంగంలో రాణించాలని సూచించారు. ఈ ప్రారంభం కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పిడిడి.ఆర్ డి ఓ ఉమాదేవి, మెప్మా డి.ఎం.సి బాలరాజ్, మెప్మా సిబ్బంది మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుని అభినందించి సన్మానించిన మంత్రి



**మదనాపురం మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వాకిటి శ్రీహరిని మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల అథ్లెటిక్ లో ఉత్తమ ప్రతిభను కనపరచి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారంతో పాటు 15 వేల రూపాయలను అందుకున్న కర్వేన తాండా బాబునాయక్ కుమారుడు గురుకుల విద్యార్థి అభినాయక్ ని మంత్రి వాకిటి శ్రీహరి అభినందించి కొనియాడారు. కార్యక్రమంలో ఆత్మకూర్, మదనాపురం మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎం. హృదయరాజు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎం.ఎల్.టి, ఎం.పీ.హెచ్.డబ్ల్యూ మరియు ఈటీ కోర్సులు2023,2024,2025 సంవత్సరంలో పూర్తి చేసిన విద్యార్థులకు మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ వోకేషనల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 26న అప్రెంటిషిప్ జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని,కావున జోగులాంబ గద్వాల జిల్లాలో ని ఈ మూడు సంవత్సరాలలో కోర్సులు పూర్తిచేసిన వారు అప్రెంటిషిప్ జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి ఎం. హృదయరాజు ఓ ప్రకటనలో తెలిపారు. మీయొక్క స్టడీ సర్టిఫికెట్స్ 3 సెట్లతో జిరాక్స్ కాపీలను తీసుకొని జాబ్ మేళాకు హాజరుకావాలని కోరారు.

# శ్రీ చైతన్య స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యు ఆందోళన

### - నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు
### - ఎంఈఓ శంకర్ నాయక్



స్కూల్ ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎంఈఓ, విద్యార్థి సంఘం నాయకులు

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్ పేరు మీద అనుమతి ఉంటే శ్రీ చైతన్య టెక్నో కరికులం అనే స్కూల్ బోర్డు పెట్టి నడిపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలు అమ్ముతున్నారన్నారు, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు, కొన్ని నోట్ పుస్తకాల పైన ఎలాంటి ఎమ్మార్పీ ధర లేకున్నా అధిక ధరలకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు, నిబంధన ప్రకారం ప్లే గ్రౌండ్ కూడా సరిగ్గా లేదన్నారు, ఆందోళన విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్ శ్రీ చైతన్య స్కూల్ వద్దకు చేరుకొని స్కూల్ ప్రిన్సిపాల్ తో మాట్లాడారు. నిబంధనకు విరుద్ధంగా స్కూల్ ఎలా నడుపుతారని ఎంఈఓ ప్రశ్నించారు, స్కూల్ నేమ్ బోర్డులో అదనంగా టెక్నో కరికులం పెట్టడంపై ఎంఈఓ ఆగ్రహం వ్యక్తం చేశారు, పరిమిషన్ ఏ విధంగా స్కూల్ పేరు ఉందో ఆ విధంగానే ఉండాలని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎం ఈ ఓ హెచ్చరించారు, అధిక ధరలకు బుక్కులు విక్రయిస్తున్న విషయం విద్యార్థి సంఘం నాయకులు ఎంఈఓ కు చెప్పడంతో పుస్తకాలు విక్రయించే స్టోర్ వద్దకు వెళ్లి ఏ విధంగా అమ్ముతున్నారు అనే విషయాలను తెలుసుకున్నారు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ తో పాటు యాప్ ల పేరుతో అధిక డబ్బులు వసూలు చేయడంపై ఆరా తీశారు, నోట్ బుక్స్ లు కానీ, యాప్ అమౌంట్ గానీ తీసుకోవాలని ఎలాంటి ఒత్తిడి చేసిన చర్యలు తప్పవని ఎంఈఓ హెచ్చరించారు, ఫీజు నియంత్రణ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై తీర్మానం చేశాకే ఫీజులు పెంచాలని సూచించారు, ఎవరి నుండి అయినా ఫిర్యాదు వచ్చిన చర్యలు తప్పవని ఎంఈఓ హెచ్చరించారు, ప్రభుత్వ నిబంధన ప్రకారమే పాఠశాలలు నడుపుకోవాలని సూచించారు, ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన విరమించారు, ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు అక్కడికి చేరుకొని విద్యార్థి సంఘ నాయకులకు నచ్చ చెప్పారు,ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కార్తీక్, నితిన్, రామ్, సాయి తదితరులు ఉన్నారు.



స్కూల్ ముందు ఆందోళన చేస్తున్న పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు



పుస్తకాల స్టోర్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ

# నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం, నూతన డిగ్రీ కళాశాల భవనానికి భూమి పూజ

### - కొడంగల్ నియోజికవర్గ ఇంచార్జ్ ఎనుమల తిరుపతి రెడ్డి





**మద్దూర్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించిన పురపాలక సంఘం కార్యాలయాన్ని శనివారం రోజు కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. తదుపరి మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన, దువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో 60 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, అందులో 59 మంది లబ్ధిదారులకు దువ పత్రాలు అందజేయడం జరిగింది అని అన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా మంజూరైన డిగ్రీ కళాశాల భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ కాడ అధికారి వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మండల అధికారులు, కాంగ్రెస్ లీడర్స్, మున్సిపల్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవనం పళ్లతోటను పరిశీలించిన అదనపు కలెక్టర్ నరసింగ రావు



**ధరూర్ మేజర్‌న్యూస్:** పార్చర్ల గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనం పండ్లతోట పెంపకం డ్రాగన్ ఫ్రూట్స్ పండ్ల తోటను పరిశీలించిన అదనపు కలెక్టర్ నరసింగ రావు పండ్లతోట పెంపకం గురించి రైతుతో అదనపు కలెక్టర్ నేరుగా రైతు శారదమ్మ ను ప్రభుత్వ పథకము నుండి ఏమి వచ్చినావని, కూలీ రూపాయలు వచ్చినాయా అడిగి తెలుసుకున్నాడు. పండ్లతోటకు ఎరువులు, సరైన సమయంలో నీళ్లు పెట్టి మంచి దిగుబడి వచ్చేటట్టు చూసుకోవాలని రైతు బలపడితే గ్రామం బాగుంటుంది గ్రామం బాగుంటే దేశం బాగుంటుంది. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను రైతులు వినియోగించుకోవాలి అని రైతుకి సూచించాడు. ఈ కార్యక్రమంలో. ఏపీడి శ్రీనివాసులు, ఏపీవో శరత్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ మస్తాన్, టి ఏ అలిన్ పాషా, ఫీల్డ్ అసిస్టెంట్ హనుమంతు, పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350